

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 17 | డిసెంబర్ | 2025 | పేజీలు : 16


- మూడవ విడత గ్రామ ప్రథమ పౌరులను తేల్చనున్న ఓటర్లు
- ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- పర్యవేక్షిస్తున్న కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులు
- పోలీంగ్ కేంద్రాల వద్ద నిషేదాజ్ఞలు
- వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1991 మంది పోలీస్ సిబ్బంది తో ఎన్నికల బందోబస్తు











# పల్లె తీర్పు నేడే







సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా లో మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామ సర్పంచులు ఎవరనేది ఓటర్లు బుధవారం తేల్చనున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పంచాయతీల్లో పోలింగ్ జరగనుంది. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రమే అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలీస్ బలగాలు భద్రత ను

మిగతా 2లో..



## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రభాగం

మా దేవుళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు

బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలపై మంత్రి సీతక్క ఆగ్రహం

ములుగు, డిసెంబర్16, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ జరిగిన రెండు విడుదల ఎన్నికల్లో కాంగ్రెస్

మిగతా 2లో..

## ధనుర్మాస ఉత్సవ కార్యక్రమానికి శ్రీకారం



2 లో

## మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ముఖ్య లక్ష్యం

వనదేవతలకు మొక్కులు

28 ఎకరాలలో బస్టాండ్ నిర్మాణం

క్యూ లైన్స్ , భక్తులు వేసి ఉండే గదులు



8 లో

## బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య ఘర్షణ



3 లో

## అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం

రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో రూ.4 కోట్ల 10 లక్షల తో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ముఖ్యమంత్రి చే యుజీడి, ఐడిఓసి,ఇంటిగ్రేటెడ్ స్కూల్ లకు శంకుస్థాపనలు నిర్వహింపజేస్తామన్న మంత్రి

త్వరలో నిరుపేదలకు 2200 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ



7 లో

## నెక్కొండలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమానికి శ్రీకారం



నెక్కొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మరో ఆధ్యాత్మిక కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈనెల 16 నుండి జనవరి 14 వరకు నెలరోజులపాటు ధనుర్మాస ఉత్సవం జరగనుంది. విష్ణుమూర్తికి,విష్ణు భక్తులకు ప్రీతిపాత్రమైన ,పరమపవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి అమ్మవారి చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి, గణపతి లక్ష్మీనారాయణుల పూజ చేసిన అనంతరం కార్యక్రమం భక్తుల సమక్షంలో ప్రారంభమైంది.ఈరోజు ఒక పాశురం పారాయణ చేశారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి, శ్రీరామలింగేశ్వర సేవా సమితి ప్రతినిధులు శేష పవన్ కుమార్ ,కిషన్,యాదమ్మ తదితరులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రభాగం

మొదటి పేజీ తరువాయి..

పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఘన విజయం సాధించిందని, అదే సమయంలో ఆదివాసీ సంస్కృతి, సమ్మక్క- సారలమ్మ జాతర, ప్రజల ఆత్మగౌరవంపై తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించేదిలేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క -సారలమ్మ దేవతలు మా ఇలవేల్పులు. మా చరిత్ర రాళ్లపై కాదు రాతి శిలలపై చెక్కబడుతోంది. అది తరతరాలకు వారసత్వ సంపదగా నిలుస్తుంది. మా దేవుళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు అంటూ బిఆర్ఎస్ కీలక నేతలపై మంత్రి పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారం ములుగు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో రెండు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇప్పటి వరకు 8,566 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 61.24 శాతం ఓట్లతో రాష్ట్రవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీకి విజయాన్ని అందించిన కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, అభ్యర్థులు, ముఖ్యంగా ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉందని, అదే సమయంలో గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందించాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చిందని మంత్రి వివరించారు. ములుగు నియోజకవర్గంలో మొత్తం 105 గ్రామ పంచాయతీల్లో 85కు పైగా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారని, కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ రెబల్స్ కూడా గెలిచారని తెలిపారు. ఇది ములుగులో కాంగ్రెస్కు ఉన్న బలాన్ని స్పష్టంగా చాటుతోందని అన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, వారి ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శిస్తూ, రాళ్లు కాదు రాతి శిలలపై చెక్కబడిన చరిత్రే ఆదివాసీల అస్తిత్వానికి నిదర్శనమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఇళ్ల విషయంలో బిఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడుతూ, పదేళ్ల అధికారంలో ఉండి కనీసం పది ఇళ్లైనా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిన్నర కాలంలోనే 5 వేల ఇళ్లను మంజూరు చేసిందని స్పష్టం చేశారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే కొందరికి కళ్లమంటగా మారిందని ఎద్దేవా చేశారు. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ గెలిస్తే భూములు గుంజుకుంటుం దంటూ కావాలని దుష్ప్రచారం చేయడం నీచ రాజకీయమని వ్యాఖ్యానించారు. మా దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ ఊరుకునేది లేదని మరోసారి హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ సొంత గ్రామం దేవగిరిపట్నం, అలాగే ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాల్వపల్లిలో కూడా కాంగ్రెస్ గెలిచిన వాస్తవాలను సోషల్ మీడియాలో వైరల్ చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి హితోపదేశం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పల్లె తీర్పు నేడే

మొదటి పేజీ తరువాయి..

పర్యవేక్షించనున్నాయి. ఇదిలా ఉండగా సర్పంచ్ గా పోటీ పడుతున్న అభ్యర్థుల ప్రచారం గడువు సోమవారం సాయంత్రం ముగిసింది. అప్పటి నుంచి ప్రలోభాల పర్వం మొదలు పెట్టారు. అభ్యర్థులు నేరుగా ఓటర్ల ఇంటికి వెళ్లి నగదు, మద్యం, బహుమతులు ఇచ్చి ఓటు తమకే వేయాలని కోరుతు న్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.



### పోలీస్ కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు...

మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద రాష్ట్ర ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు 18వ తేది ఉదయం 10 గంటల వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ నెల 17 న జరిగే మూడవ విడత పోలింగ్ నేపథ్యంలో శాంతిభద్రతల పరి రక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేదించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

### 1991 మంది పోలీస్ సిబ్బంది తో ఎన్నికల బందోబస్తు...

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పంచాయతీ మూడవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్దం చేశామని ఇందుకోసం పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్







తెలిపారు. నేడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1991 మంది పోలీసులను వినియోగిస్తున్నట్లు సిపి పేర్కొన్నారు. ఇందులో ముగ్గురు డిసిపి లతో పాటు అదనపు డిసిపి లు ఐదుగురు , ఏసిపి లు 16 మంది, 29 మంది ఇన్స్ స్పెక్టర్లు , 131 మంది ఎస్ ఐ లు, 120 ఏ ఎస్ ఐ, 339 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 1218 మంది కానిస్టేబుల్స్, 258 మంది హోంగారడ్స్ తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎన్నికల వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించినట్లు తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారి ఇంచార్జ్ గా ఉంటారని, రూట్ మొబైల్స్ టీములు, షాడో పార్టీలు , ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్ ఐ, ఏ ఎస్ ఐ తో పాటు హెడ్ కానిస్టేబుల్స్ , కానిస్టేబుల్స్ , హోంగారడ్స్ లు విదులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్




బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని సిపి వెల్లడించారు. ఎన్నికల వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నార. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.



## రెమ్యూనరేషన్ 2500 ఇవ్వాలంటూ

# ఎన్నికల సిబ్బంది నిరసన







### కలెక్టర్ హామీతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది

మహాదేవపూర్ డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల నిర్వహణ కోసం వచ్చిన సిబ్బంది ఎన్నికల నియమావాలి ప్రకారం రెమ్యునేషన్ అందించాలని కోరుతూ మండల కేంద్రంలో పోలింగ్ నిరసన తెలిపారు. ఎన్నికల నియమవళి ప్రకారం తమకు రెమ్యూనరేషన్ అందించకుండా వ్యత్యాసంగా అందిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెమ్యూనికేషన్ ఎన్నికల నియమావళి ప్రకారం అందించాలని డిమాండ్ చేస్తూ సాయంత్రం 4 గంటల వరకు విధులకు వెళ్లకుండా అధికారుల వద్ద నిరసన తెలిపారు. వరంగల్. ములుగు జిల్లాలలో 2500 రూపాయలు రెమ్యూనరేషన్ ఇస్తుండగా భూపాలపల్లి జిల్లాలో మాత్రం 1500 రూపాయలు ఎలా ఇస్తున్నారని అధికారులను నిలదీశారు. దీంతో జిల్లా అసిస్టెంట్ పోలింగ్ అధికారి ఎంపీడీవో రవీంద్రనాథ్ జిల్లా కలెక్టర్ తో





మాట్లాడి 2000 రూపాయలు రెమ్యూనరేషన్ అందిస్తామని తెలుపగా మరో 500 రూపాయలు తో పాటు ఎన్నికల మరుసటి రోజు ఓ డి ఇవ్వాలని కోరడంతో అధికారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి హామీ ఇవ్వడం తో ఎన్నికల సిబ్బంది నిరసన విరమించి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి తో బయలుదేరారు.

### పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

మండలంలోని 162 పోలింగ్ స్టేషన్లకు 473 మంది సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామాగ్రి తో పోలీస్ బందోబస్త్ తో పోలింగ్ కేంద్రాలకు వాహనాల ద్వారా వెళ్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలి

### అటవీ,పర్యావరణ శాఖమంత్రి - కొండా సురేఖ

### గెలుపొందిన సర్పంచ్ లకు సన్మానం

గీసుగొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్గా ఘన విజయం సాధించిన రడం భరత్ కుమార్,మనుగొండ గ్రామంలో పేర్ల శ్రావణ్,సూర్యతండాలో భానోతు రాఘవేంద్ర ను తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ లను మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల ఆశలను



నెరవేర్చే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నవీన్ రాజ్,ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వసూలు రాజా అరెస్టు

### రిమాండ్ కు తరలింపు

### స్వామి మాలకే అపఖ్యాతి తెచ్చిన ప్రబుద్ధుడు




తొర్రూర్ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ లో నమస్తే తెలంగాణ పత్రికలో పనిచేస్తున్న పోల్ రాజ్ అనే వ్యక్తి లక్ష రూపాయలు బాధితుల నుండి వసూలు చేయడం జరిగిందని తొర్రూర్ ఎస్ఐ గొల్ల మూడి ఉపేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అంటూ బాధితుల నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేసిన విషయంలో ఈ వసూలు రాజాలపై ఈనెల 11వ తారీఖున కేసు నమోదు చేయగా ఏ1గా ఉన్న సిగ్నేచర్ స్టూడియో యాంకర్ జాటోత్ ఉపేందర్ ను ఇదివరకే రిమాండ్ చేయగా పరారీలో ఉన్న తొర్రూరు నమస్తే తెలంగాణ విలేకరి అయిన చెడుపాక పోల్ రాజు పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన వ్యక్తి ఇతను తొర్రూరు బస్టాండ్ లో కార్గో సెంటర్ నడుపుకుంటూ నమస్తే తెలంగాణ పత్రికలో పనిచేస్తున్నాడు. ఈ నిందితున్ని మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకొని తొర్రూరు జె ఎఫ్ సి ఎం కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగిందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పలు నేరాలు చేసిన పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ అన్నారు. అదేవిధంగా ఇట్టి కేసులో లోతైన విచారణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య ఘర్షణ

చెన్నారావుపేట డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట, మంగళవారం అర్ధరాత్రి మండలంలోని చెరువుకొమ్ము తండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు కొట్లాటకు దిగారు. తండాలో ఓ దగ్గర చలి కాచుకుంటున్న సమయంలో ఇరు పార్టీల నాయకుల మధ్య మాటా మాటా పెరిగి మంట కర్రలు, రాళ్లతో ఒకరి పై మరొకరు పరస్పర దాడులు చేసుకున్నారు. పోలీసులకు సమాచారం అందడంతో తండాకు చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. గాయల పాలైన వారిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ





నాయకులే.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పై విచక్షణరహితంగా దాడి చేశారని.. మా కార్యకర్తలకే దెబ్బలు తగిలాయని, దాడులకు పాల్పడ్డ వారి పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు.





## నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



తాడ్వాయి డిసెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణ పునరుద్ధరణ అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం



లోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణ అభివృద్ధి పనులను,గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, రహదారులను,ఫ్లోరింగ్ సుందరీకరణ పనులను,జంపన్న వాగు పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో, గుత్తేదారులతో మాట్లాడుతూ డిసెంబర్24వ తేదీ లోపు దేవాలయ ప్రాంగణ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహా జాతరకు విచ్చేసే కోట్లాదిమంది భక్తులకు దేవాలయ ప్రాంగణం మహా కళాఖండంగా దర్శనమిస్తుందని ప్రతి భక్తుడికి మధురా నుభూతిని కలిగించే విధంగా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్ సురేష్ బాబు, విఒ వీరస్వామి, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నాలుగు మండలాల్లో మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఆత్మకూరు లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఆత్మకూరు, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు బుధవారం జరుగుతుండగా ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి మూడో విడత ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులకు కేటా యించబడిన పిఒ, ఓపిఓల రిపోర్టింగ్ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి ఇప్పటివరకు ఎంతమంది రిపోర్ట్ చేశారని అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో ఆయా పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులను తీసుకున్న పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించారా అని రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఎన్నికల విధులు కేటాయించబడినట్లు మొబైల్ ఫోన్ కు వచ్చిన సందేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వాహన సదుపాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ మెటీరియల్, పోలింగ్, కౌంటింగ్ అంశాల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో





గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.



మంగళవారం ఆయా మండల కేంద్రాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**మూడో విడత ఎన్నికలు జరిగే మండలాలు 4...**

ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాలు ఉండగా,ఇందులో గ్రామ పంచాయతీలు – 67 (మొత్తం 68, ఏకగ్రీవం – 1 పూర్తి గ్రామ పంచాయతీ) ఉన్నాయి. వార్డులు – 563 (మొత్తం – 634, ఏకగ్రీవం –71) ఓటర్లు 111822 (పురుషులు 54293 స్త్రీ 57528, ఇతరులు ఒకరు ఉన్నారు. ఎన్నికల విధులలో పి. ఓ 626, ఏ. పి. ఓలు – 897 ఉన్నారు. మొత్తం సిబ్బంది – 1523 ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు. బుధవారంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. మొదటి, రెండు దశలు ఇప్పటికే పూర్తికాగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. సర్పంచ్, వార్డు స్థానాలకు పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆత్మకూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు

నడి కూడ/శాయంపేట/ ఆత్మకూర్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల





కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను



ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## చెన్నారావుపేట పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్






చెన్నారావుపేట డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలంలో 3వ విడతలో బుధవారం నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పటిష్టంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను వేర్వేరుగా మండలాలవారిగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితాలు, ముద్రలు, ఫారాలు తదితర ఎన్నికల సామాగ్రి సమయానికి, పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో గందరగోళం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసేలా సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన చోట వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, సుమా, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారులు ఎం పి డి ఓ శివానంద్, తహసీల్దార్ అబిద్ అలీ , ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చక్కటి ఏర్పాట్లు

## అధికారులను అభినందించిన ఎలక్షన్ అబ్సర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. నేడు జరిగే గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎలక్షన్ అబ్సర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్డ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. స్పెషల్ కౌంటర్ లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక



రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరించాలన్నారు. పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాల న్నారు. ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేడు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఎలక్షన్ అబ్సర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధికారులను అభినందించారు కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు





# ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం

## ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బాల మాయాదేవి



చెన్నారావుపేట డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బాల మాయదేవి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సామాగ్రి పంపిణీ నిమిత్తం చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి ఎన్నికల సామాగ్రిని ఆర్వోలు పిఓ లకు అందజేశారు. అనంతరం ఎన్నికల సిబ్బంది అన్ని గ్రామాలకు చేరుకొని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల పరిశీలకురాలు బాల మాయాదేవి మాట్లాడుతూ.... మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బందిని ఎన్నికల సామాగ్రిని తరలించుటకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట్ పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శివానంద్,స్థానిక ఏపిఎం ,ఏపీవో ఎంఈఓ, జిపిఓ లు, ఆరువోలు పీవోలు ఓపికలు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఎన్నికలను

# పటిష్టంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**ఈనెల 17న 3వ విడతలో ఎన్నికలు నిర్వహించే**
**పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**



ఖానాపూర్, డిసెంబర్ 16 , మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో 3వ విడతలో బుధవారం నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పటిష్టంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో, నెక్కొండ లోని మహేశ్వరి గార్డెన్స్ లో, ఖనాపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ లో, చెన్నారావుపేట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను వేర్వేరుగా మండలాల వారిగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ



ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితాలు, ముద్రలు, ఫారాలు తదితర ఎన్నికల సామాగ్రి సమయానికి, పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో గందరగోళం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసేలా సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన చోట వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, సుమా, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారులు ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

తాడ్వాయి డిసెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణ పునరుద్ధరణ అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణ అభివృద్ధి పనులను,గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, రహదారులను,ఫ్లోరింగ్ సుందరీకరణ పనులను,జంపన్న వాగు పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో, గుత్తేదారులతో మాట్లాడుతూ డిసెంబర్24వ తేదీ లోపు దేవాలయ ప్రాంగణ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహా జాతరకు విచ్చేసే కోట్లాదిమంది భక్తులకు దేవాలయ ప్రాంగణం మహా కళాఖండంగా



దర్శనమిస్తుందని ప్రతి భక్తుడికి మధురానుభూతిని కలిగించే విధంగా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు,తహసిల్దార్ సురేష్ బాబు, విఒ వీరస్వామి, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








## పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**
**పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన**




మహాదేవపూర్ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: మూడవ విడత నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లే సిబ్బందితో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి లిస్టు ప్రకారం పరిశీలించి తనికి చేసుకోవాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే జోనల్ రూట్ అధికారులు తెలియజేయలని సూచించారు. ఎన్నికల నియమాలను పాటించి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. రూట్ జోనల్ నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆమె సూచించారు. అదనపు సామాగ్రి ఆర్ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైతే వారు అధికారులను సంప్రదించాలని సూచించారు. పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత సామాగ్రిని జాగ్రత్తగా శీలువేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. మహాదేవపూర్ మండలంలోని 18 గ్రామ పంచాయతీకి సంబంధించిన పోలింగ్ సామాగ్రి ఎన్నికల సిబ్బంది తరలించే ప్రక్రియను ఆమె పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు సమయంలో ఎన్నికల సిబ్బంది ఎన్నికల భత్యం రవాణా తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఆమె జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతున్నట్లు తెలిపారు.ఆమె వెంట జిల్లా అసిస్టెంట్ పోలింగ్ అధికారి ఎంపీడీవో రవీంద్రనాథ్ తహసిల్దార్ రామారావు తదితరులు ఉన్నారు.



# ఓటర్లను ఆకట్టుకునేలా హరిత గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు


## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో మూడవ విడతలో బుధవారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో మూడవ విడతలో ఈ నెల 17వ తేదీన బుధవారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు నర్సంపేట మండలంలో లక్నేపల్లి ఇటుకాలపల్లి పోలింగ్ కేంద్రాలు, ఖనాపూర్ మండలంలో ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు, చెన్నారావుపేట మండలంలో ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాడ్ పోలింగ్ కేంద్రాలు, నెక్కొండ మండలంలో రెడ్లవాడ, ఆలంఖానిపేట్ పోలింగ్ కేంద్రాలను ఓటర్లను



ఆకట్టుకునేలాహరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.



# అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం

వరంగల్, డిసెంబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. మంగళ వారం వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లోని 32, 41 డివిజన్ లలో రూ.4 కోట్ల 10 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్లు, డ్రైన్ లు సైడ్ వాల్ లు బాక్స్ డ్రైన్ ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నియోజక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో తాను శాసన సభ్యురాలుగా ఉన్నపుడు వేసిన రోడ్లు అని ప్రస్తుతం దెబ్బతిని పనికి రాకుండా పోయిన నేపథ్యంలో మేయర్, కమిషనర్ స్థానిక కార్పొరేటర్లు స్థానిక నాయకుల సహకారంతో ఏక్కడ ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి వారి అవసరం మేరకు అంచనాలు తయారు చేసి వరంగల్ తూర్పు నియోజక వర్గం లో ప్రతి డివిజన్ లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. హౌసింగ్ కు సంబంధించి అన్ని డివిజన్ లలో అర్హులైన వారికి ఎల్ 1 కింద ఇప్పటికే ఇండ్లు కేటాయించడం జరిగిందని, కొంతమంది ఇండ్లు రాలేదు అని అడుగుతున్నారని, రీ వెరిఫికేషన్ కింద మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని వారిని కోరడం జరిగిందని అన్నారు. స్థలాలు ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేయడం, తమ వద్ద పెండింగ్ లో ఉన్నాయని అలాంటి వారికి సహకారం అందిస్తామని, స్థలం లేని వారికి రెండు పడక గదుల గృహాలు కేటాయిస్తామని ఇందుకోసం డబుల్ బెడ్రూం గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. దాని ప్రకారం 2200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వరంగల్ తూర్పు నియోజక వర్గం లో అందుబాటు లో ఉన్నాయని త్వరలో ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నారని, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజీడి), వరంగల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం (ఐ డి ఓ సి)ప్రారంభో త్సవానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించనున్నా మని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అన్ని పనులను మంజూరు చేయించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించు కోవడం జరుగుతుందని అన్నారు. రూ. 200 కోట్లతో నియోజక వర్గానికి రెసిడెన్షియల్ స్కూల్ ను కేటాయించారని, నియోజకవర్గంలో స్థల



లభ్యత లేకపోవడం వల్ల వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లో గల స్థలాని ఎన్ ఓ సి ద్వారా తీసుకోవడానికి కలెక్టర్ క్లియరెన్స్ ఇచ్చారని ఆది టెండర్ దశలో ఉందని దానిని కూడా ముఖ్యమంత్రి చేతులతో పునాది రాయి వేసేలా చూస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానం నిరుపేదల సంక్షేమమేనని , విద్యను ప్రామాణికంగా తీసుకొని ముందుకెళ్లడమే కాకుండా క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ అన్ని రంగాలలో ముందుకెళ్లడానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ 2025 ను నిర్వహించినట్లు తెలిపారు. 2047 సం.వరకు మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధన లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో ప్రపంచ దేశాలన్నీ తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నాయని అన్నారు. 41 వ డివిజన్ పరిధి లోని నాగమయ్య గుడి ప్రాంతం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును మంత్రి క్షేత్ర స్థాయిలో సందర్శించారు.వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం సందర్భం గా శివ నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో నిర్మిస్తున్న డక్ట్ డ్రైన్ పనుల స్థితి గతుల క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి పనుల పురోగతిని మేయర్ కమిషనర్ లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా



చైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు పల్లం పద్మ, రవి ,పోశాల పద్మ ,స్వామి ,భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా, దామోదర్ యాదవ్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, చింతాకుల అనిల్ కుమార్ ,డి ఆర్ ఓ విజయ లక్ష్మీ ,ఈ ఈ సంతోష్ బాబు , తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్ ,డి ఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



కాటారం, డిసెంబర్ 16, మేజర్ సూర్య న్యూస్: మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో నీ బి ఎల్ ఎం గార్డెన్ లో ఎన్నికల సామాగ్రి గ్రామాలకు తరలించడంతో ఆయన హాజరైన పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 200 మీటర్ల దూరంలో ఉండేటట్టు చూడాలని పోలీసు ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల జరిగే రోజు గొడవలు గాని ఏదైనా జరుగుతే ఎన్నికల కోడ్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో మూడవ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రౌడీషీటర్ లను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సూర్యనారాయణ, తాసిల్దార్ నాగరాజు , ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, , ఎస్ ఐ శ్రీనివాస్, ఎస్ ఐ 2 రాజశేఖర్, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ గౌడ్, ఆర్ ఐ వెంకన్న, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ వాట్సాప్ మెసేజ్ ను నమ్మి మోసపోకండి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 16 (మేజర్ న్యూస్): వాట్సాప్ లో జిల్లా కలెక్టర్ ఫోటోను ఉపయోగించి డబ్బులు పంపాలని కోరుతూ నకిలీ సందేశాలు పంపిస్తున్న ఘటనలపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. తన ఫోటోను ప్రొఫైల్గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ అధికారులకు, వ్యక్తులకు వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు పంపించాలని అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి లావాదేవీలు చేయవద్దని అధికారులకు, ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో లేదా హోదాను ఉపయోగించి వచ్చే సందేశాలు నకిలీవని, తన తరపున వ్యక్తిగతంగా గానీ, వాట్సాప్ ద్వారా గానీ డబ్బులు అడగబోనని ఆయన స్పష్టం చేశారు. నకిలీ మెసేజీలు అందిన వెంటనే సంబంధిత వాట్సాప్ నంబర్లను బ్లాక్ చేయాలని, సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆ ప్రకటలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ముఖ్య లక్ష్యం



**వనదేవతలకు మొక్కులు**

**28 ఎకరాలలో బస్టాండ్ నిర్మాణం**

**క్యూ లైన్స్ , భక్తులు వేసి ఉండే గదులు**

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి ఐపీఎస్**



తాడ్వాయి డిసెంబర్16మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం,అధిక బస్సులను ఏర్పాటు చేయడమే లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల దృష్ట్యా మేడారం ఆర్టీసీ బస్ స్టాండ్, బస్సుల ప్రాంగణం, ప్రయాణికులు వేచి ఉండే ప్రదేశాలు, శుభ్రత, తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికను పరిశీలించి ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడారం జాతర కోసం 28 ఎకరాల సువిశాల ప్రదేశంలో బస్టాండ్ ఏర్పాటు,క్యూలైన్స్ , భక్తులు వేచి ఉండే గదులు , తదితర నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25 తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని, విధులలో డ్రైవర్లు కండక్టర్లు టెక్నికల్ అధికారులు ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా చూడాలని మెరుగైన రవాణా సేవలు అందించాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మేడారం వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం , బస్సుల ఏర్పాటు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. తాడ్వాయి నుంచి మేడారం చేరుకునే అటవీ మార్గం మధ్యలో సిగ్నల్ సమస్య ఉండటంతో కమ్యూనికేషన్ కోసం ప్రతి కిలోమీటర్ కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అనంతరం సమ్మక్క సారమ్మ వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ శివం ఉపాధ్యాయ,ఆర్టీసి ఈడిఎం మునిశేఖర్,ఈడి వెంకన్న,ఈడి సాల్మన్, ఆర్ఎం విజయ భాను, ఆర్ఎం రవి చంద్ర, అధికారులు, పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.







# ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



నెక్కొండ,డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల ప్రక్రియను మూసే వరకు పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. నెక్కొండ మండలంలో పోలింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు. స్థానిక మహేశ్వర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. వివిధ పోలింగ్ కేంద్రాలకు నియమితులైన పోలింగ్ సిబ్బందికి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న అధికారులకు పాలు సూచనలు చేశారు. జెడ్పి సీఈఓ రాొరెడ్డి ఉదయాన్నే నెక్కొండకు చేరుకొని దగ్గరుండి పోలింగ్ సిబ్బందికి, సూచనలు అధికారులకు తగు ఆదేశాలు ,సూచనలు చేశారు. స్పెషల్ ఆఫీసర్ అనూరాధ, ఎంపీడీవో డాక్టర్ లావణ్య, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీవో దయాకర్ ,ఎంఈఓ రవికుమార్ తదితరులున్నారు.

# ఈ నెల 20 న సర్పంచ్, వార్డు సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: మూడవ విడతగ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఈ నెల 20 వ తేదీన ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలిసిందిగా ఆదేశించినట్లు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

వరంగల్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి ఖానాపూర్, నర్సంపేట మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, నర్సంపేట, వరంగల్ ఆర్డీవోలు ఉమారాణి, సుమ, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, జిల్లా పశువర్ధక శాఖ అధికారి బాల కిషన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ఆలయ పునర్నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

### ఫ్లోరింగ్,గోడ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

తాడ్వాయి డిసెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య : ఆలయ పునర్నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఫ్లోరింగ్, గోడ నిర్మాణ పనులను మంగళవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పనులన్నీ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్తో మాట్లాడారు. పనుల్లో ఆలస్యం జరగకుండ ఉండేందుకు పగలు,





రాత్రి విరామం లేకుండా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్కు ఆదేశించారు. భక్తుల సౌకర్యం, భద్రత దృష్ట్యా పునర్నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే భక్తుల రాక మొదలైనందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా పనులను చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులు పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని వారికి కనీస సౌకర్యాలు విద్యుత్ సదుపాయం కల్పించి రాత్రి సైతం పని చేసే వీలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పస్ర సీఐ దయాకర్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ,మధుకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 34 గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు

నెక్కొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండమండలంలోని 39 గ్రామపంచాయతీలకు గాను ఐదు గ్రామాల్లో సర్పంచ్ వార్డు స్థానాల్లో ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నికవగా మిగిలిన 35 గ్రామపంచాయతీలకు బుధవారం ఎన్నిక జరగనుంది. 300 పోలింగ్ కేంద్రాలలో అధికారులు ఏర్పాటు చేశారు 16 రూట్లలో 8 మంది జోనల్ అధికారులను నియమించి






678 మంది పోలింగ్ సిబ్బందిని ,39 మంది రిటర్నింగ్ అధికారులను ఈ ప్రాంతాలకు కేటాయించారు. మండలంలో 12 సమస్యాత్మక గ్రామాలను పోలీసులు గుర్తించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ లావణ్య, మండల పంచాయతీ అధికారి దయాకర్ ఆధ్వర్యంలో పోలింగ్ ఏర్పాట్లు చేశారు.

# కుష్టు వ్యాధి నివారణకు ములుగు జిల్లాలో సమన్వయ చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. గోపాల్ రావు

ములుగు, డిసెంబర్ 16, (మేజర్ న్యూస్ సూర్య ) : ములుగు జిల్లాను కుష్టి వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా అందరూ ఐక్యతతో సమన్వయ చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. గోపాల్ రావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం–2025పై ఒకరోజు ఓరియంటేషన్ ట్రైనింగ్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కుష్టి వ్యాధి మైకోబాక్టీరియం






లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే సాధారణ వ్యాధి అని, ఇది శాపం లేదా వంశపారంపర్య వ్యాధి కాదని స్పష్టం చేశారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ప్రారంభ దశలో ఎం.డి.టి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ చికిత్స అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభ్యమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. చంద్రకాంత్ మాట్లాడుతూ, జిల్లాలో 487 టీమ్లతో ఇంటింటి సర్వే నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 18 నుంచి 31 వరకు కొనసాగుతుందని, ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## క్రీడల్లో గాయపడ్డ విద్యార్థికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

### రూ.11,116 వేల ఆర్థిక సాయం

గణపురం రూరల్, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన ఇంటర్ సెకండియర్ బైపిసి విద్యార్థి గుర్రం విగ్నేష్ గత నెలలో పీఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన క్రీడల్లో గాయపడగా అతనికి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అండగా నిలిచారు. మంగళవారం విద్యార్థి ఇంటికి వెళ్లి రూ.11,116 వేల ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి,టి.రజిత డాక్టర్ కె శ్రీ సుధ పిఈటి మమత,ఎస్ శంకర్ సిహెచ్ మహేష్ .బి.రమేష్ ఎండి మసూద్ పాషా విద్యార్థులు హెడ్ బాయ్ జస్వంత్ హెడ్ గర్ల్ సింధూజ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే రేవూరిని కలిసిన సర్పంచ్,వార్డు సభ్యులు



గీసుగొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులు,వార్డు సభ్యులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఆయన సొంత నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా కొనయమాకుల గ్రామ సర్పంచ్ వజ్ర రాజు,ఉప సర్పంచ్ పీసాల రాజేశ్వర్ రావు,వార్డ్ సభ్యులు..మార్గం వెంకటేశ్వర్లు,పీసాల రాధాబాయి,షాపురం మౌనికను ఎమ్మెల్యే అభినందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పాలన అందించి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తా సర్పంచ్ - వీరగోని రాజ్ కుమార్



గీసుగొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)గీసుగొండలో కోతుల బెడద సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని సర్పంచ్ వీరగోని రాజకుమార్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీసుగొండ మండల కేంద్రంలో గత 10 సంవత్సరాలుగా వానర సైన్యం హడలెత్తిస్తుందని తెలిపారు.ఏళ్ల తరబడి కంటిమీద కునుకులేకుండా చేస్తున్న వానర దండుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమస్య పరిష్కరించాలని చాలా మంది ప్రచారంలో పాల్గొన్నప్పుడు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.ఈ నెల 20 జరిగే ప్రమాణ స్వీకారం తరువాత గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తామని అన్నారు.కాగా సర్పంచ్ ఎన్నికల్లో తనను 400 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఎలాంటి ద్వేషాలకు పోకుండా గ్రామ అభివృద్ధికి అందరూ కలసి రావాలని,ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు.

# ఆదానీ, అంబానీల లాభం కోసమే

# బొగ్గు బ్లాకుల వేలం



### సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం వేయడాన్ని ఒప్పుకు నేదే లేదు

### బొగ్గు బ్లాక్ ల వేలం నుండి జెన్ కో విరమించు కోవాలి

### మణుగూరు పికె ఓసి2 ని వేలం వేస్తే

### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం

### ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 16 మేజర్ న్యూస్: ఆదానీ, అంబానీల లాభం కోసమే బొగ్గు బ్లాకుల వేలం వేయాలని చూస్తున్నారని కోల్ ఇండియా వ్యాప్తంగా 41బొగ్గు బ్లాకులను కేంద్రం ప్రభుత్వం వేలం వేయడాన్ని ఒప్పుకునేదే లేదని, మణుగూరు పికె ఒసి2 డిప్ సైట్ ని వేలం వేస్తే కార్మిక సంఘాల ఆధ్వర్యంలోమరో పోరాటం తప్పదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీ యూసీ కొమురయ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. లాభాల్లో ఉన్న మణుగూరు పికె ఓసి2 ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలైన ఆదాని, ఏఎంఆర్ జెన్ కో మేఘ కృష్ణారెడ్డి, ప్రభుత్వ రంగ సంస్థలైన జెన్ కో కంపెనీలకు వేలం వేయడానికి ఏడు కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. పీకే ఓ సీ2ను సింగరేణి దక్కించుకోకుంటే మణుగూరులో సింగరేణి మనుగడకే ప్రమాదం పొంచి ఉందన్నారు. అందులో ప్రభుత్వ రంగ సంస్థ అయిన జెన్కో వేలంలో పాల్గొనడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే జెన్ కో సంస్థ వేలం నుండి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మణుగూరు పీకే ఓసి 2 ఓసి బ్లాక్ లలో సుమారు 60 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, 167 హెక్టార్లలో బొగ్గు ఉందని, కంపెనీకి ఆదాయాన్ని తెచ్చి దాన్ని ప్రైవేట్ కంపెనీలకు వేలం వేయడం దుర్మార్గమని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీలకు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని, వారికి లాభం చేకూర్చడం కోసమే ఈ బొగ్గు బ్లాగులను వేలం వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మణుగూరు పీకే ఓసి2 ని వేలం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ కమిటీగా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోలేని సింగరేణి రక్షణ కోసం విశాఖ స్టీల్ ఉద్యమంలాగా రాబోయే రోజుల్లో కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, స్థానిక నాయకులు నల్ల సత్తి కుమారస్వామి బాబురావు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు లో ప్రత్యేక అలంకరణలో ఆండాళ్ గోదాదేవి

### ధనుర్మాస వ్రతం ప్రారంభం

తొర్రూరు డిసెంబరు 16 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు పట్టణ కేంద్రంలో అలంకరణలో అండాళ్ గోదాదేవి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మండలంలోని అమ్మా పురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో హరిపిరాలలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం మధ్యాహ్నం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు మాట్లాడుతూ సూర్యుడు ధనుర్ రాశిలో సంక్రమణం జరుగుతున్నందున ఈ మాసాన్ని ధనుర్మాసంగా వ్యవహరిస్తారని ఈ నెల రోజులపాటు వైష్ణవ ఆలయాలలో వెంకటస్వామి ఆలయాలలో ఉదయం సుప్రభాత సేవకు బదులుగా ఆండ్రాల్ గోదాదేవి ఆలపించిన 30 పాశురాలు ఉదయం భక్తులు పారాయణం చేస్తూ రోజుకు ఒక శ్లోకం చొప్పున ముందుగా చదువుతూ తదుపరి తిరుప్పావై మొత్తం పారాయణం చేస్తారని అత్యంత భక్తి శ్రద్ధలతో గోదాదేవి శ్రీరంగనాధుని మనసులో నిలుపుకొని సేవా కాలం చేసి శ్రీ రంగనాథుని అనుగ్రహానికి ప్రసన్నురాలు అయిందని చెప్పారు ఈ మాసం పాటు వెంకటేశ్వర స్వామి మాలల ధరిస్తారని చెప్పారు . పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాద వినియోగం చేశారు నెలరోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తూ స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని గోదా కళ్యాణం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని ఆయా కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని చెప్పారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ గీతా రాజేందర్రెడ్డి తో పాటు మిగతా సభ్యులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ పేపర్లు ఆర్వోలు, పోలింగ్ అధికారులకు పంపిణీ

### సమస్యాత్మక పంచాయతీల్లో కట్టుదిట్టమైన పోలీస్ భద్రత

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 18 గ్రామ పంచాయతీలు, పంచాయతీలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వెంకటాపురం మండల పరిధిలోని తిప్పాపురం, కలిపాక, బోధపురం, పెంకవాగు, ఆలుబాక, సురవీడు, ఏదిర తదితర అటవీ గ్రామ పంచాయతీలను అత్యంత సమస్యాత్మక ప్రాంతాలుగా అధికారులు గుర్తించడం జరిగింది. మొత్తం 18





పంచాయతీలను సమస్యాత్మకంగా పరిగణిస్తూ జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయడం జరిగింది . మండలంలో మొత్తం 25,336 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 13,455 మంది మహిళా ఓటర్లు, 11,870 మంది పురుష ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉందని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ సదుపాయం లేని అటవీ గ్రామ పంచాయతీలలో పోలింగ్, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వీడియోగ్రఫీ ఏర్పాటు చేయగా, మిగతా పంచాయతీలలో వెబ్కాస్టింగ్ లైవ్ను ములుగు జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేసినట్లు వెల్లడించడం జరిగింది. మండలంలోని 18 పంచాయతీలలో 60 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో




ఉండగా, వెంకటాపురం, మరికాల పంచాయతీలలో సర్పంచ్ పదవికి ఏడుగురు చొప్పున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. బహుముఖ, త్రిముఖ, చతుర్ముఖ పోటీలతో ఎన్నికలు ఉత్కంఠగా మారాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి, లంచ్ అవర్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ పేపర్లు ఆర్వోలు, పోలింగ్ అధికారులకు పంపిణీ చేసి, సాయంత్రం లోగా తమ తమ పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



# ది కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ కల్పలత సూపర్ బజార్ ను ఆకస్మిక తనికి చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, డిసెంబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా ది కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ కల్పలత సూపర్ బజార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ మొదటగా ఎమ్మెల్యే వెళ్లిన వెంటనే కార్యాలయంలో సిబ్బంది లేకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రిజిష్టర్ లో 7 గురు సిబ్బంది ఉన్నప్పటికీ కేవలం ముగ్గురు మాత్రమే హాజరవ్వడం అందులో ఇద్దరు మాత్రమే విధులలో ఉండటం పై ఎమ్మెల్యే నాయిని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఎమ్మెల్యే నాయిని రికార్డులు, రిజిస్టర్, జమ, ఖర్చు తాలూకా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గతపాలకుల చేతిలో ఇంకా కీలు బొమ్మల్లా వ్యవహరిస్తూ సభ్యత్వ నమోదులో ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని తనికీలలో స్పష్టంగా కనిపించినట్లు ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదుకు చెల్లించిన రుసుము మొత్తాన్ని పక్కదారిలో ఉపయోగించి వాటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేకపోవడం పట్ల ఆయన వారిని ప్రశ్నించారు. కల్పలత సూపర్



భారీ స్థాయిలో జరిగిన కుంభకోణం,అక్రమాలు

బినామీల పేర్లతో జీతాలు, సొంత వాహనాలకు డీజిల్, సభ్యత్వ నమోదులో అవకతవకలు పట్ల అగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాయిని

జిల్లా అధికార యంత్రంగా వెంటనే సంబధిత పత్రాలను పరిశీలన చేసి, సీజ్ చేయాలి

సత్వరమే కమిటీ రద్దు చేసి, విచారణ చేపట్టాలని కలెక్టర్, ఆర్డీవోలకు సూచించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



బజార్ పాలక మండలి సభ్యులు తమ స్వప్రయోజనాలకు డీజిల్, పెట్రోల్ గడిచిన 3 ఏళ్లుగా వాడుకున్నారని వాటికి ఎటువంటి అనుమతులు లేవని, డీజిల్ డబ్బులు కూడా చెల్లాయించలేదని ఎమ్మెల్యే నాయిని దృష్టికి వచ్చాయి.కో ఆపరేటివ్ ఆధీనంలో నడుస్తున్న పెట్రోల్ బంక్ లో 10 మంది సిబ్బంది పేరుతో నెలకు 10000 ల చొప్పున జీతాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. జీతాలు తీసుకుంటున్న వారి వివరాలు రిజిస్టర్ లో ఉన్నప్పటికీ వారి సంతకాలు లేవు.తనికీలా అనంతరం రిజిస్టర్ లను వెంటనే జప్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఫోన్ ద్వారా వివరించారు. ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చాలా రోజులుగా కల్పలత సూపర్ బజార్ లో అవకతవకలు జరిగాయని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి రంగంలో అవినీతి జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇక్కడ జరిగిన కుంభకోణంపై వెంటనే విచారణ చేపట్టాలని సంబధిత అధికారులను కోరడం జరిగిందన్నారు.సొసైటీలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని, తప్పు చేసిన వారిని వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

మల్హర్, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య :మల్హర్, మహాముత్తారం మండలాల్లో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మల్హర్, మహా ముత్తారం మండలాలలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను ఆయన సందర్శించి, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామగ్రిని సమగ్రంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్కు అవసరమైన ఇతర సామగ్రి సరైన విధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీసుకున్నారా లేదా అనే అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులతో మాట్లాడి, పోలింగ్ రోజు విధులు అత్యంత బాధ్యతాయుతం నిర్వహించాలని సూచించారు. మెటీరియల్ స్వీకరించిన అనంతరం ప్రతి అంశాన్ని మరోసారి జాగ్రత్తగా పరిశీలించుకుని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.పోలింగ్ రోజు శాంతిభద్రతలు, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రమబద్ధమైన పోలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు కె. రవి కుమార్, శ్రీనివాస్, ఎంపిడిఓలు క్రాంతి కుమార్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.





# నివాళులర్పించిన సోదా



పరకాల ,డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని సి ఎస్ ఐ కాలనీ 2వ వార్డుకు చెందిన మడికొండ రత్నాకర్ తల్లి మడికొండ పుష్ప అనారోగ్యంతో సోమవారం మంగళవారం వారి పార్థివదేవాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. కార్యక్రమంలో ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, మడికొండ సుధాకర్, బొచ్చు కరుణాకర్, బొచ్చు జెమిని, మడికొండ చెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మ్యాన్ హోల్



గీసుగొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ కాశీబుగ్గ నుండి పోచమ్మ మైదాన్ వెళ్లే ప్రధాన రహదారి డి మార్ట్ సమీపంలో మ్యాన్ హోల్ ధ్వంసమై ప్రమాదకరంగా మారింది.మ్యాన్హోల్స్ పై కప్పులు లేకపోవడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళలో ఆ దారిలో వేళ్లే వారు మ్యాన్హోల్ మూత తెరచి ఉండటంతో అందులో పడి గాయాల పాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు.ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్16,మేజర్ న్యూస్(సూర్య):మండలంలోని తాటికొండగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ వారు విజిఎస్ స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు పెనుమాటి వెంకటేశ్వర్లు మంగళవారం తెలియజేశారు. సంస్థకు చెందిన బంధం లింగారెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా సంస్థ ప్రతినిధి పల్లె రాజిరెడ్డి ద్వారా ఈ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అనసూయ, కృపమ్మ, సోమేశ్వరి, జగదీష్, రవి, సువర్ణ పాల్గొన్నారు.

# 3వ విడతత ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ

### జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డి. ప్రశాంత్

కన్నాయిగూడెం, డిసెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య): కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలురు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డి ప్రశాంత్ కుమార్ మంగళవారం రోజున తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఓటరు జాబితాలు, సీల్స్, పోలింగ్ సామగ్రి తదితర మెటీరియల్లు క్రమబద్ధంగా పంపిణీ జరగాలని, మెటీరియల్ తో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరిగేలా ఏర్పాట్లు చేయా లని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన మెటీరి య ల్లు పూర్తిగా పరిశీలించుకొని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే అధికా రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తతతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలింగ్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, ఎంపిడిఓ అనిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









### భర్త మృతి చెందడంతో బీమా చెక్కు అందజేత



పరకాల, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణానికి చెందిన కొలుగూరి సరోజన భర్త కొలుగూరి రాజేశ్వరరావు చిరు వ్యాపారం నిర్వహించుకునేందుకు సుమారు ఆరు నెలల క్రితం బంధన్ బ్యాంక్ పరకాల బ్రాంచ్లో రూ.50 వేల రుణం తీసుకున్నారు. రుణం తీసుకునే సమయంలో ఆయన బీమా సౌకర్యం పొందగా, రూ.లక్ష బీమా చేయించారు. అయితే రెండు నెలల క్రితం రాజేశ్వరరావు మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీమా నిబంధనల ప్రకారం బంధన్ బ్యాంక్ ద్వారా రూ.లక్ష బీమా మొత్తానికి సంబంధించిన చెక్కును సోమవారం కొలుగూరి సరోజనకు అందజేశారు. కార్యక్రమంలో పరకాల బ్రాంచ్ మేనేజర్ బానోతు నరేష్, ఏరియా మేనేజర్ బాధవత్ శ్రీను, ఏజెంట్ మాలోతు అనిల్ పాల్గొన్నారు. బీమా సౌకర్యం ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా లభించిందని బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఎంపీడీవో క్రాంతి కుమార్

### పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

మల్హార్,డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 46 పోలింగ్ కేంద్రాలలో 17న బుధవారం ఎన్నిక జరగనున్నట్లుగా తెలిపారు. మండల వ్యాప్తంగా 13 సర్పంచ్ స్థానాలకు,102 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. ఐదుగురు రూట్ ఆఫీసర్లు, ఐదుగురు జోనల్ ఆఫీసర్లు, వందమంది మంది





పోలింగ్ సిబ్బందితో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికలను సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఓటర్ జాబితాలు, సీల్స్, పోలింగ్ సామాగ్రి మెటీరియల్స్ తో మండల కేంద్రమైన తాడిచెర్ల జూనియర్ కళాశాల నుండి ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది తరలి వెళ్లారు. నేడు బుధవారం ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, లంచ్ చేసిన తర్వాత రెండు గంటలకు కౌంటింగ్ స్టార్ట్ అయి సాయంత్రానికి ఫలితాలు వెలువడతాయని ఎంపిడిఓ అన్నారు. పూర్తి చేసి రిటర్నింగ్ అధికారులు పూర్తి సమాచారం అందిస్తారని తెలిపారు.

# రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో మానుకోటలోనే ఏర్పాటు చేయాలి

## - భారీ ర్యాలీ, మానవహారం



మహబూబాబాద్ డిసెంబర్ 16మేజర్ న్యూస్ (సూర్య): రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోట లో ఏర్పాటు చేయాలని అఖిల పక్ష కమిటీ, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.మంగళవార జిల్లా కేంద్రంలోని అఖిలపక్ష కమిటీ, విద్యార్థి సంఘాల,కుల సంఘాల ఆధ్వర్యంలో రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోటలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వివేకానంద సెంటర్ లో భారీ ర్యాలీ నిర్వహించి,మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మానుకోటలో ఏర్పాటు చేయాల్సిన డిపోను వేరే జిల్లాకు తరలించే ప్రయత్నం చేస్తే,తమ నిరసనలో భాగంగా మానుకోట రాళ్లకు పని చెప్పాల్సి వస్తుందని అన్నారు.ఈ డిమాండ్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.దక్షిణమధ్య రైల్వే జోన్ పరిధిలోని మహబూబాబాద్ లో రూ,908.15 కోట్ల తో మెగా మెయిన్టెనెన్స్ డిపో ఏర్పాటు చేయుటకు అక్టోబర్ లోనే ఉత్తర్వులు విడుదల చేయడం జరిగినదని,ఈ డిపో లో పీరియాడికల్ ఓవర్హాలింగ్, రెగ్యులర్ ఓవర్హాలింగ్, సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి సదుపాయాలు ఉంటాయని,దీనివలన ఈ ప్రాంతం లో పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ మెగా డిపో ను వదులు కోవడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా లేరని, రైల్వే అధికారులు తమ నివేదికలో మానుకోట డిపో ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా గుర్తించాలని కోరారు.ఇప్పటికే ఈ డిపో సాధనకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగానే ఉంది.రాజకీయంగా ఇక్కడినుండి తరలించే ప్రయత్ననాన్ని ఉద్యమ స్ఫూర్తితో అన్నీ రాజకీయ, కుల, ప్రజా, విద్యార్థి, ఇతర సంఘాలు అడ్డుకునే విధంగా ఒకే గొంతుకతో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాలు డిఎస్ ఎఫ్ ఐ,ఎస్ ఎఫ్ ఐ,పిడిఎస్ యు,విజెఎస్, కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సిపిఐ ఎం ల్ న్యూ డెమోక్రసీ,టిడిపి,టిపి జేఎసి,కుల సంఘాలు ఎల్ హెచ్ పి ఎస్, వడ్డెర సంఘం,రజక సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం, ప్రైవేట్ అధ్యాపకుల సంఘం ,తెలంగాణ కళాకారుల సంఘం,డోలీ సత్యనారాయణ, మైసా శ్రీనివాస్,కెలోత్ సాయికుమార్ ,గుగులోతు సూర్య ప్రకాష్,పట్ల మధు,బోనగిరి మధు, నాగరాజు, ఇరుగు మనోజ్, కేలోత్ సాయి, గుగులోత్ సూర్య ప్రకాష్, ఖలీల్, ఫరీద్, గౌని ఐలయ్య, మండల వెంకన్న, ప్రేంచంద్ వ్యాస్,గుగులోత్ బీమానాయక్, నిమ్మల శ్రీను,బోడ రమేష్, వై. కృష్ణప్రసాద్,కుమ్మరికుంట్ల నాగన్న, సంపంగి రాంచంద్రు, షేక్ జానీ, సోమా విష్ణు వర్ధన్,దుగ్గి గోపాల్, అడపా మల్లికార్జున్, దుగ్గి లింగమూర్తి, కుర్ర మహేష్,ఖాజాపాషా,ప్రసాద్ రమేష్, కంబాలపల్లి సత్యనారాయణ,హలవత్ లింగ్య, సామ పాపయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచులను సన్మానించిన పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి ,డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్, సర్పంచులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలిపించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.నల్లబెల్లి మండలంలోని గత మూడు దశాబ్దాలుగా నామీదా నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీ మీద నిలబడిన సర్పంచులను గెలిపించి ఆశీర్వదించిన మండల ప్రజలకు ఆయన మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి వరుస విజయాలతో ఆధిక్యాన్ని అందించారని పేర్కొన్నారు. 2001 నుండి ఇప్పటి వరకు జరిగిన 5 ఎన్నికలో కూడా 5 సార్లు మెజారిటీ ఇచ్చారని తెలిపారు. సర్పంచులుగా మీరు ప్రజల యొక్క కలలను నిజం చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మండల పార్టీ అధ్యక్షులు , మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసి, అన్ని గ్రామాల నూతన సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి

## -వద్దిరాజు కిషన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



ఇనుగుర్తి, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించారని, వారి నమ్మకం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లకు ఇనుగుర్తి మండల అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వద్దిరాజు కిషన్ సూచించారు.ఇనుగుర్తి మండల పరిధిలోని బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించిన నేపథ్యంలో మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఇందుకోసం తాను సర్పంచుల వెంట ఉండి నడుస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళిక రూపొంది ంచాలని, సమిష్టి కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండల అభివృద్ధికి ముందుండి నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నా తండా, కోమటిపల్లి, అయ్యగారిపల్లి, చిన్న ముప్పారం గ్రామాల సర్పంచులు జాటోత్ హరిచంద్ నాయక్, మద్దెల బిక్షపతి, మలిశెట్టి శోభన్, రాయిలి భవాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంతటి గొప్ప విజయాన్ని చేకూర్చినందుకు ప్రజలకు రుణపడి ఉంటా


## – తమ్మడపల్లి కుమార్, ఇనుగుర్తి సర్పంచ్



ఇనుగుర్తి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఇనుగుర్తి సర్పంచ్ అభ్యర్థి తమ్మడపల్లి కుమార్ మరియు వార్డు సభ్యులు గెలుపొందిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి నూతన సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ తో పాటు 9 వార్డు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో కలిసి ముందుకు సాగుతామని ముఖ్యంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న గ్రామ అభివృద్ధి కోసమే తీసుకుంటామే తప్ప వ్యక్తిగతంగా సొంత నిర్ణయాలు తీసుకోమని అన్నారు. ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన పెద్దల సూచనలు,సలహాలు పాటిస్తామని అన్నారు. చాలా సంవత్సరాల తర్వాత గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చినందుకు ప్రజల మాటను తీసివేయకుండా ఎల్లవేళలా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,గంజి శ్రీనివాస్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు, వార్డు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన రామచంద్రా గూడెం సర్పంచ్

- గ్రామ అభివృద్ధికి అన్నీ విధాల సహాయసహకారాలు అందిస్తా
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- గ్రామ అభివృద్ధికి అండగా ఉంటాం
- మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్





లింగాలఘణపురం డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం రామచంద్రా గూడెం నూతన సర్పంచ్ సాయి రెడ్డి మల్లా రెడ్డి ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో కలిసిన రామచంద్రగూడెం గ్రామ నూతన సర్పంచి మరియు గ్రామ నాయకులు మొదటి విడత సర్పంచ్ ఎలక్షన్లో రామచంద్ర గూడెం సర్పంచ్ సాయిరెడ్డి మల్లారెడ్డి గారు గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీ కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఐదవ వార్డు సభ్యులు గంగుల భూపతిరెడ్డి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సిరిసనగండ్ల రాజు, సీనియర్ నాయకులు గంగుల నర్సిరెడ్డి, వసంత,సాయిరెడ్డి,అపర్ణ, గంగుల సుధాకర్ రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, గంగుల తిరుపతిరెడ్డి,కొత్త కృష్ణారెడ్డి,కొత్త జనార్దన్ రెడ్డి,కొత్త మల్లారెడ్డి, నెల్లుట్ల కిష్టయ్య,సాయి రెడ్డి రాంరెడ్డి,రచ్చ దేవేందర్ రెడ్డి ,చొప్పరి నాగరాజు, కుమ్మరి కుంట్ల విజయ్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దేవరాయ రాజు, దామెర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య సర్పంచ్ భర్త ఉపసర్పంచ్

- సర్పంచ్,ఉపసర్పంచ్ జెట్టి మహేశ్వరి-అజాద్ చంద్రశేఖర్





దంతాలపల్లి,డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో బార్య భర్తలిద్దరూ సర్పంచ్,ఉపసర్పంచ్ గా ఎన్నికైనారు.సర్పంచ్ అభ్యర్థిగా జెట్టి మహేశ్వరి ఎన్నికల బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ సమయంలో పది వార్డులలో 8 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన రెండు వార్డులతో పాటు సర్పంచ్ స్థానానికి ఈ నెల 14న నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా మహేశ్వరి గెలుపొందారు అనంతరం నిర్వహించిన ఉపసర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా గెలిచిన ఆమె భర్త హైకోర్టు న్యాయవాది జెట్టి అజాద్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సదయ్య తెలిపారు. దంపతులు ఇద్దరూ గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్లుగా ఎన్నికవ్వడం పట్ల గ్రామస్తులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అయ్యప్ప దర్శనానికై ఇరుముడితో బయలేల్లిన అయ్యప్ప స్వాములు

- అయ్యప్ప శరణు ఘోషతో 41రోజుల దీక్ష సంపూర్ణం



నెల్లికుదురు డిసెంబర్16 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోనిమదనతుర్తి టీక్యతండా అయ్యప్ప స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు అయ్యప్ప స్వామిస్మరణతో శరణుఘోషతోదీక్షనుసంపూర్ణం చేసుకొనిమంగళవారం మండల కేంద్రంలోని శివాలయంలోరాకేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని బానోతుయాకన్న(12), గుగులోతు సురేందర్(4), బానోతు నాగరాజు(3), యాకన్న కన్నేస్వామితోకలిసి అయ్యప్ప దర్శనానికి బయలు దేరారు.ఇరుముడి కార్యక్రమానికిఅయ్యప్ప స్వాములు జి రాము,హరి, అనిల్,నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస ప్రారంభ ఉత్సవాలు





భీమదేవరపల్లి, డిసెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య): సంక్రాంతికి నెలరోజుల ముందే ప్రారంభమయ్యే ధనుర్మాస ప్రారంభ ఉత్సవాలను కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గణపతి పూజ, శైవ శుద్ధి, పుణ్యాహవచనం, గంట పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి బ్రహ్మోత్సవాల పత్రిక (కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక)ను లిఖించి ఆలయ ఈవో కిషన్ రావుకు అందజేశారు. అర్చకులు మాట్లాడుతూ.. నేటి నుంచి సరిగ్గా ఒక మాసం అనంతరం సంక్రాంతి జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ధనుర్మాసం నుంచి మకర సంక్రాంతి వరకు చలి తీవ్రత అధికంగా ఉంటుందని, ఈ సమయంలో భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కాలాన్ని సంప్రదాయంగా 'సంక్రాంతి నిలబెట్టడం'గా పేర్కొంటారని వివరించారు. ధనుర్మాసంతో పాటు చాంద్రమానం ప్రకారం వచ్చే పుష్యమాసం కూడా అంతర్గ తంగా ముడిపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్ తో పాటు అర్చకులు వినయ్ శర్మ, రమేష్, సందీప్, వీరభద్రయ్య, శరత్చంద్ర, శివకుమార్, శ్రావణ్, గురు ప్రసాద్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# లింగాలఘణపురం గంగాపుత్ర సంఘం నాయకుడు బలపల శ్రావణ్ జన్మదిన వేడుకలు



లింగాలఘణపురం డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రంలో గంగాపుత్ర సంఘం నాయకుడు బలపల శ్రావణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి,లింగాలఘణపురం నూతన సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు, జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లింగాల ఆదిత్య,యూత్ నాయకులు, బోయిని యకన్న, తుంగ కౌశిక్, బోయినీ శివకృష్ణా, ఎదునూరీ సంపత్, తదితరులు పాల్గోన్నారు.

# దళిత మహిళలను అవమానించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ, గద్దల కిషోర్ మాదిగ



బచ్చన్నపేట డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని దళిత మహిళలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాతిరెడ్డి శశిధర్ రెడ్డి అనే వ్యక్తి నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వద్ద నిలబడి అదే క్రమంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళలు వెళ్తుండగా వారిని చూసి మాదిగ కులస్తులు నేను చెప్పినట్టే వినాలని లేదంటే మీరెంత మీ బతుకులు ఎంత అని బూతు మాటలు తిడుతూ మాదిగలు అని దూషిస్తూ నాన్న బూతులు తిట్టాడని వర ఇంటికి వెళ్లి వాళ్ళ భార్యతో చెప్పగా శశిధర్ రెడ్డి భార్య మా కాళ్లు మొకడానికి మా ఇంటికి వచ్చారా అని ఆమె మాపై బూతు మాటలు తిట్టారుని బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఎమ్మార్పీఎస్ నాయకుల ద్వారా పిటీషన్ అందించారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, దళితులపై జరుగుతున్నటువంటి దాడులను కులం పేరు చెప్పి దూషిస్తున్నటువంటి ఎంతటి వ్యక్తులనైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో రాస్తారో ధర్నాలు, ప్రతి మండల కేంద్రంలో నిరాహార దీక్షలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారి మహేష్, ఇరుగు ప్రకాష్, తిరుపతి, కుమారస్వామి, గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచులు





దంతాలపల్లి,డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు మంగళవారం ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ ని మర్యాదపూర్వకంగా మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ నూతనంగా గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూగులోతు బట్టు నాయక్, లింగారెడ్డి,గురుపాల్ రెడ్డి,నెమ్మది యాకయ్య, సర్పంచులు పొన్నోటి బాలాజీ, అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి,మంగీలాల్, పోట్యా నాయక్, ఆవుల శ్రావణి - సురేష్ యాదవ్, చంద్రావతి, దైద సుమలత - వెంకన్న,ఉపసర్పంచ్ దాసరి వెంకన్న, నాయకులు నెమ్మది యాకయ్య, హరిక్రిష్ణ,రాములు,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గిర్వాణి,దుండి వెంకటేశ్వర్లు, పొన్నోటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పచ్చని పాఠశాలయే లక్ష్యంగా ముందుకెళ్లాలి

### - ఎస్.హెచ్.వి.ఆర్ రాష్ట్ర పరిశీలకులు నాగరాజు



నెల్లికుదురు, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : పరిశుభ్రమైన పచ్చని పాఠశాలయే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ హరిత విద్యాలయ్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎచ్వీఆర్ రాష్ట్ర బృందం మంగళవారం జిల్లాలోలని పలు పాఠశాలల్లో క్షేత్ర పరిశీలిన నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఎచ్వీఆరఖ రాష్ట్ర పరిశీలకులు నాగరాజు మహబూబాబాద్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ తాళ్లపూసపల్లి, నెల్లికుదురు మండలంలోని జడ్పీహెచ్ఎస్ నెల్లికుదురు, కాచికల్ ప్రాథమికోన్నత పాఠశాల, తొర్రూరు మండలంలోని పీఎస్ఆర్ పాఠశాలలో సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పరిమల పూర్ణచందర్ తో కలిసి క్షత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో శానిటేషన్, టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం, డస్టుబిన్స్ తదితర వాటిని పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో మొత్తం 8 పాఠశాలల్లో పరిశించాల్సి ఉన్నాయని తెలిపారు. 4 పాఠశాలలోల పరిశీలిన పూర్తైనట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్హెచ్వీఆర్ పోర్టల్లో ఆన్లైన్ చేసిన సమాచారంను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. సంబంధిత నివేదికను నిర్దేశిత పార్మెట్లో ఉన్నత అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏ.రాందాస్, సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పరిమల పూర్ణచందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.రవి, కనుకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘన విజయాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటా

### - కుమ్మరికుంట్ల సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్





దంతాలపల్లి,డిసెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోనే అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించిన కుమ్మరికుంట్ల గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ-అనిల్ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ సర్పంచ్ తో పాటు అధిక వార్డు స్థానాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ఉప సర్పంచ్,వార్డు సభ్యులతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు.

## భూక్య రమేష్ నాయక్‌కు మాజీ ఎంపీ అభినందనలు



మహబూబాబాద్ డిసెంబర్ 16మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో భాగంగా మండలంలోని సాధు తండా గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన భూక్య రమేష్ నాయక్ సర్పంచ్‌గా గెలుపొందడంతో మాజీ పార్లమెంటు సభ్యురాలు, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత నాయక్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన రమేష్ నాయక్ కు శాలువాతో సన్మానించి అభినందించారు. రమేష్ నాయక్ గ్రామంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తూ, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అంతేకాకుండా భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీజెడ్పీకోఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, రాజేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అమ్మబాయి ఉప్పలమ్మ సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పారాయణం





జనగామ జిల్లా. సూర్య (ప్రతినిధి డిసెంబర్ 16 మేజర్ న్యూస్) : జనగామ భక్త బృందం ఆద్వర్యంలో ఉప్పలమ్మ సహిత భక్తాంజనేయ దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, చందన,పత్రపూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామలో ప్రతి మంగళవారం రోజు ఒక్కొక్క దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించాలని సంకల్పించామని కావున వీలైన మహిళలు వచ్చి పారాయణంలో పాల్గొనాలని కోరారు

# జనగామలో గులాబీ గర్జన

## - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పోటెత్తిన బీఆర్ఎస్ శ్రేణులు
## - పల్లా సమక్షంలో పార్టీలో చేరిన ఇండిపెండెంట్ ప్రజాప్రతినిధులు



జనగామ టౌన్ డిసెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కిక్కిరిసిపోయింది. సుమారు 2500 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి బీఆర్ఎస్ బలాన్ని చాటి చెప్పారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలు పొందిన సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, అలాగే ఇండిపెండెంట్‌గా విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా గారు వారిని ఆత్మీయంగా స్వాగతించి శాలువాలతో సత్క రించారు. అనంతరం పలువురు ఇండి పెండె ంట్ ప్రజాప్రతినిధులు పల్లా గారి సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు. వారికి గులాబీ కండు వాలు కప్పి పార్టీ తరఫున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ స్థాయి లో బీఆర్ఎస్‌పై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ ఫలితాల్లో స్పష్టంగా కనబడుతుంది. పార్టీకి అతీతంగా గెలిచిన ప్రజాప్రతినిధులు సైతం అభి వృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్‌తో కలిసి రావడం సంతో షకరమని తెలిపారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులందరితో సమ న్వయం తో పని చేస్తూ జనగామ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# వాలంటీర్‌లు నిబద్ధతతో అవగాహన కలిగించండి

## - బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
## - 25,26 డివిజన్‌లలో క్షేత్ర స్థాయి పరిశీలనలు





వరంగల్ టౌన్, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : వాలంటీర్ లు నిబద్ధతతో అవగాహన కలిగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం శానిటేషన్ తనిఖీలో భాగం గా నగర పరిధి లోని 25,26 వ డివిజన్‌లో. కమిషనర్ ప్రత్యక్షం గా సందర్శించి పారిశుధ్యాన్ని పరిశీలించారు. సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ 25 వ డివిజన్‌లో సానిటేషన్ స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తడి పొడి చెత్తను వేరుగా అందించడంపై అవగాహన కల్పిస్తున్నారా, వారికి కేటాయించిన ఇళ్లను సందర్శిస్తున్నారా, సేకరించిన తడి చెత్తను ఎక్కడికి తీసుకెళ్తున్నారు వంటి విషయాలను వారిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రెండు కాలనీలలో పర్యటించి స్వచ్ఛ ఆటోలో పనితీరును పరిశీలించారు. 26వ డివిజన్ లక్ష్మీ పురం లో గల కమేలా ను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి రోజు కమేలా కు వచ్చే జంతువులు ఎన్ని, ఏ విధంగా చెక్ (తనిఖీ)చేస్తున్నారు, జంతువుల నుండి వచ్చే వ్యర్థాలను ఎక్కడికి పంపిస్తున్నారు వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న కమ్యూనిటీ హాల్ ను కమిషనర్ తనిఖీ చేసి మాట్లాడుతూ అందులో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే అంచనాలు తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా 15 వ ఆర్థిక సంఘం నిధులతో కొనసాగుతున్న పనులను కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమం లో ఎంహెచ్ఓ డా.రాజేష్, ఏ సి పి ఖలీల్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈహబీబ్ , టిఎంసి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు ఘన సత్కారం



నెల్లికుదురు డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామ స్వరాజ్యం సర్పంచులతోనే సాధ్యమని మానుకోట టైమ్స్ న్యూస్ చానల్ అధినేత బొడ్డు అశోక్ అన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు ఘన సత్కారం చేసి జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఛానల్ సీఈఓ అశోక్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం సర్పంచ్లతోనే సాధ్యమని నూతనంగా ఎన్నికైన సర్పంచులు నమ్ముకున్న ప్రజల కోసం అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఛానల్ కెమెరామెన్ చదల యాకాంతం, జర్నలిస్ట్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్ లతోపాటు పాల్గొన్నారు.

# నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



గీసుగొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నేటి నుంచి నేల రోజుల పాటు ధనుర్మాస ఉత్సవాలు కొనసాగు తాయని ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోత్రనామాలతో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్ చారి,రాజు చారి, కమిటీ అధ్యక్షులు బొమ్మినేని నారాయణరెడ్డి,కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్ దామోదర్ రెడ్డి





దంతాలపల్లి,డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని రామానుజపురం గ్రామ నూతనంగా సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి మంగళవారం ప్రభుత్వ విప్ ల,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్‌ని మర్యాద పూర్వకంగా మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ నూతనంగా గెలుపొందిన సర్పంచ్ దామోదర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూగులోతు బట్టు నాయక్, లింగారెడ్డి,గురుపాల్ రెడ్డి,నెమ్మది యాకయ్య,సర్పంచులు పొన్నోటి బాలాజీ, మంగీలాల్, పోట్యా నాయక్, ఆవుల శ్రావణి - సురేష్ యాదవ్,చంద్రావతి, దైద సుమలత - వెంకన్న,ఉపసర్పంచ్ దాసరి వెంకన్న,నాయకులు హరిక్రిష్ణ,రాములు,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గిర్వాణి,దుండి వెంకటేశ్వర్లు, పొన్నోటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.